# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

బుధవారం 12, నవంబర్ 2025




## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**నిర్మల్ పట్టణం, నవంబర్ 11, ప్రభాతవార్త**

కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రతి సంవత్సరం జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన విశిష్ట పాత్రను మిగతా 2లో..

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

★ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**లక్షెట్టిపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**

విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో రాణించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మైదానంలో నిర్వహించిన తెలంగాణ వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ జిల్లాస్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో రాణిస్తూ సామాజిక దృక్పథం కలిగి ఉండాలని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని కలిగిస్తాయని, స్నేహభావం పెంపొందుతుందని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు. క్రీడలతో చదువులో ఏకాగ్రత పెరుగుతుందని, ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 2025-26 మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడంతో విద్యార్థులు పోటీలలో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారని అభినందించారు. ఈ పోటీలలో జిల్లాలోని గుడిపేట బాలుర జట్టు మొదటి బహుమతి, నిర్మల్ జిల్లా బాలుర జట్టు ద్వితీయ బహుమతి గెలుపొందారని తెలిపారు. విద్యార్థులు చదువులో సైతం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

✳ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధి పొందిన వారు ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసే విధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం పూర్తి అయినందున ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, మార్కౌట్ చేయబడిన ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. 2026 సంవత్సరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 52 లక్షల మొక్కలు మిగతా 2లో..



## నేర నిర్మూలనకు కమ్యూనిటీ కాంటాక్ట్ వేదిక

✪ మంచిర్యాల డీసీపీ భాస్కర్

**రామకృష్ణాపూర్, నవంబర్ 11, ప్రభాతవార్త**

పట్టణంలోని అల్లూరి సీతారామరాజు నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల డీసీపీ భాస్కర్ పర్యవేక్షణలో రామకృష్ణాపూర్ పోలీసులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం, నేరాలను అరికట్టడం లక్ష్యంగా పోలీసులు స్థానికులతో ముఖాముఖీ చర్చ జరిపారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని 31 వాహనాలను స్వాధీనం చేసుకుని వాటి యజమానులపై మిగతా 2లో..


### ఎఐ విద్యా బోధనతో

## విద్యార్థుల మార్పుకు కృషి చేయాలి

✧ జిల్లా అదనపు కలెక్టర్, ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

విద్యా విధానంలో ఎఐ విద్యా బోధనతో విద్యార్థులలో మార్పు తీసుకొచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్, ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో విద్యా శాఖ ఆధ్వర్యంలో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) ద్వారా అందిస్తున్న బోధనలో విద్యార్థుల పురోగతి సాధించేలా మిగతా 2లో..





## యోగాను జీవితంలో భాగం చేసుకోవడం ఎంతో అవసరం

✢ శాస్త్రీయ పరిశోధన అవగాహన కార్యక్రమం

**మందమర్రి, నవంబర్ 11, ప్రభాతవార్త**

మందమర్రి ఏరియా సిఈఆర్ క్లబ్‌లో మిషన్ హెల్దీ సింగరేణి, ప్రాచీన యోగ దినచర్య - 15 సంవత్సరాల శాస్త్రీయ పరిశోధన అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై దీపప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, మిగతా 2లో..

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

నాటేందుకు లక్ష ్యంగా నిర్దేశించడం జరిగిందని, ఇందులో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలు పెంచేందుకు కార్యచరణ రూపొందించాలని, అవసరమైన మట్టి, విత్తనాలు సేకరించాలని తెలిపారు. ఈ నెల 14వ తేదీన ప్రతి ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని, పాఠశాలల అభివృద్ధికి చేపడుతున్న చర్యలపై వివరించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు 100 శాతం సమావేశానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, గృహ నిర్మాణ శాఖ పి. డి. ప్రకాష్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు, ఎ పి ఓ లు, గృహ నిర్మాణశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

స్మరించుకుంటూ, స్వాతంత్రం అనంతరం భారత తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యారంగ అభివృద్ధికి నిరంతరం శ్రమించి, అనేక సంస్కరణలను తీసుకువచ్చారని పేర్కొన్నారు. మైనారిటీల విద్యా అభివృద్ధి, మహిళా విద్యా ప్రోత్సాహానికి ఆయన చూపిన కృషి ఎంతో విలువైనదని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, యువత ఆయన ఆలోచనలను, విలువలను అనుసరించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డివైఎస్ఓ శ్రీకాంత్‌రెడ్డి, మైనార్టీ సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యోగాను జీవితంలో భాగం చేసుకోవడం ఎంతో అవసరం

ఉద్యోగులతో సంభాషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాల మేరకు ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మిషన్ హెల్తీ సింగరేణి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నాము. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం బాగుంటుంది, కుటుంబం బాగుంటే సమాజం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఆరోగ్యకరమైన జీవన విధానం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. తదుపరి ఆయన మాట్లాడుతూ, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం, శారీరక వ్యాయామం, ఆటలతో పాటు యోగాను జీవితంలో భాగం చేసుకోవడం ఎంతో అవసరం. నేటి యువత మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవడం ద్వారా భవిష్యత్తు ఆరోగ్యకరంగా ఉంటుంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు షణ్ముఖ శివచంద్ర (హైదరాబాద్) 15 సంవత్సరాల శాస్త్రీయ పరిశోధన ఆధారంగా యోగా ప్రాముఖ్యత, ఆహార నియమాలు, దైనందిన జీవితంలో పాటించాల్సిన ఆరోగ్య చిట్కాలు గురించి సవివరంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.లలిత్ ప్రసాద్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, టి. శ్రీధర్ (జీవీటీసీ మేనేజర్), అశోక్ (జీవీటీసీ శిక్షకుడు), డి.వై.పి.ఎం అసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, యోగా మాస్టర్ షణ్ముఖ శివచంద్ర, సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎఐ విద్యా బోధనతో విద్యార్థుల మార్పుకు కృషి చేయాలి

ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ప్రతి రోజు విద్యార్థులను పర్యవేక్షి ంచి వారి పఠన సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు. ఎఐ బోధనతో తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టులలో విద్యార్థులు పురోగతి సాధించాలని, విద్యార్థులు పాఠశాలకు శత శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షి ంచాలని తెలిపారు. విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి విద్యార్థులు ప్రతి రోజూ పాఠశాలకు హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, నవంబర్ 11, ప్రభాతవార్త**

వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, వయోవృద్ధులతో కలిసి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2025 సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో "వయోవృద్ధులు ప్రపంచ కార్యచరణను నడిపించే మార్గదర్శకులు: మన ఆంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు నినాదంతో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన వారోత్సవాల ప్రారంభం, 13న ఆటపాటలు, వినోద కార్యక్రమాలు, 14న ఉచిత ఆరోగ్య శిబిరాలు, 15న వయోవృద్ధుల హక్కులపై అవగాహన ర్యాలీ, 17న జిల్లాస్థాయిలో వృద్ధుల చట్టాలు, ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం, 18న గ్రామస్థాయిలో సర్పంచ్, ఇతర ప్రతినిధుల అవగాహన కార్యక్రమాలు, 19న రాష్ట్ర, జిల్లా స్థాయిలో



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు తమ పోషణ, ఇతర ఫిర్యాదుల కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 14567 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో తలపెట్టిన వారోత్సవాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వృద్ధులు పాల్గొన్నారు.

# నేర నిర్మూలనకు కమ్యూనిటీ కాంటాక్ట్ వేదిక

జరిమానాలు విధించారు. అలాగే బెల్ట్ షాపులు, గుడుంబా విక్రేతలపై కేసులు నమోదు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని డీసీపీ భాస్కర్ ప్రజలకు సూచించారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు కాపాడగలమని, ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించడం ద్వారా నేరాల నియంత్రణకు దోహదం అవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, అలాగే సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**బెల్లంపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త**

బెల్లంపల్లి ఏరియా గోలేటి సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున ఆయన సింగరేణి ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు భోదించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వార్షిక పరీక్షలు మరో నాలుగు నెలల్లో ఉన్నందున విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ సాధన చేయాలన్నారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. భారత విద్యా వ్యవస్థ లో కలాం తీసుకువచ్చిన సంస్కరణలను గుర్తుచేశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. గంట పాటు శ్రమ ధానం చేసి గడ్డి, ముళ్ళ పొదలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం కె.రాజమల్లు, డిజిఎం(సివిల్) ఎస్కే మదీనా బాషా, కరస్పాండెంట్ మండల శ్రీనివాస్, ప్రధానోపాధ్యయులు రవితేజ, వ్యాయామ ఉపాధ్యాయుడు కె. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# యూనియన్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి


**వేమనపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త**




యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ రీజనల్ మేనేజర్ వై. సురేష్ అన్నారు. మంగళవారం వేమనపల్లి మండలంలోని నీల్వాయిలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కార్యాలయాన్ని, ఎంపీడీవో కుమారస్వామి, శాఖ మేనేజర్ రాజబాపుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నీల్వాయి శాఖ కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ శాఖ ద్వారా ద్వారా ప్రజలకు, వినియోగదారులకు బ్యాంకు సేవలను మరింత అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పొదుపు, బీమా, పెన్షన్, పెట్టుబడులు ఇతర అనేక అంశాలలో ప్రజలకు సేవలు అందించనున్నట్టు వెల్లడించారు. అలాగే ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలకు సంబందించిన సేవలు, బ్యాంకులో ఏటీఎం సేవలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ మేనేజర్ తిరుపతి, చెన్నూర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, నీల్వాయి టీజీబి మేనేజర్ శివశంఖం, నీల్వాయి ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు రుద్రభట్ల లక్ష్మీనారాయణ, తలండి భీమయ్య, బోర్కుటి సంతోష్, బెడ్డల రాజలింగు, కుబిడే మధుకర్, దొంతు మేర, పిఎసిఎస్ చైర్మన్ కుబిడే వెంకటేష్, పురాణం లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ మన జీవన విధానంలో భాగం

**బెల్లంపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త**



యోగ భారతీయుల జీవన విధానంలో భాగమని యోగ తెరపిస్ట్ షణ్ముఖ శివ శర్మ అన్నారు. మంగళవారం రోజున గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులు, ఉద్యోగులకు యోగ, ప్రాణాయామం, ఆహార నియమాలపై అవగాహన కల్పించారు. యోగాసన చిట్కాలను చూపించారు. ఆరోగ్యాన్ని మించిన సంపద లేదని నిత్యం అరగంట పాటు యోగ సాధన నూరేళ్ళ ఆరోగ్య జీవనానికి మూలం అవుతుందన్నారు. జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు ఆహార అలవాట్లు, జీవన విధానంలో కొద్ది పాటి మార్పులు చేసులోని ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు మారం శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, ఎస్ఓ టు జిఎం రాజమల్లు, పర్సనల్ హెచ్ఓడి శ్రీనివాస్ అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోకాదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ సిహెచ్. హనోక్

**బెల్లంపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త**

బెల్లంపల్లిలో ఈ నెల 15వ తేదీ శనివారం రోజున లోకాదాలత్ నిర్వహించబడుతుందని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ సిహెచ్. హనోక్ ఒక ప్రకటనలో తెలియజేస్తూ మాట్లాడారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని రాజీ మార్గమే రాజమార్గం - క్షమాగుణం దైవగుణం అనే నినాదంతో, లోకాదాలత్‌ల ద్వారా కేసులు త్వరితగతిన, తక్కువ ఖర్చుతో, ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించబడతాయని, ప్రజలందరూ న్యాయపరమైన వివాదాలను దీర్ఘకాలం నడిపించకుండ, లోకాదాలత్ ద్వారా సత్వర పరిష్కారం పొందుటకు ముందుకు రావాలని సీఐ హనోక్ అన్నారు.



## బెల్లంపల్లి పట్టణంలో వన్ టౌన్ పోలీసుల తనిఖీలు

**బెల్లంపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలో వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని కాంటా ఏరియా, కొత్త బస్టాండ్ ఏరియా, హనుమాన్ స్టాచ్ వద్ద వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఢిల్లీలో బాంబు పేలుళ్ల నేపథ్యంలో ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.



## వాహనాల నిలుపుదలలో రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘన

**జైపూర్, నవంబర్ 11, ప్రభాతవార్త**

మంచిర్యాల-చెన్నూర్ ప్రధాన రహదారి పై కమర్శియల్ వాహనాలను ఇష్టానుసారం నిలిపి వేసి రోడ్ భద్రత నియామాలను ఉల్లంగిస్తూ ప్రమాదాలకు కార కులవుతున్నారు. జైపూర్ మండలంలోని రసూల్ పల్లి స్టాప్ వద్ద రోడ్‌కు ఇరువైపులా దుకాణాలు ఉన్నాయి, ఈ దుకాణాలకు సరుకులు తీసువచ్చే కమర్శియల్ వాహనాలు మెయిన్ రోడ్ పై పార్క్ చేసి వ్యాపారాలు చేసుకుంటున్నారు. రసూల్ పల్లి స్టాప్ నుండి ప్రధానంగా ముదిగుంట వెళ్లే వాహనాధారులకు, జైపూర్, బీమారం, చెన్నూరు వెళ్లే వాహనాధారులు ప్రమాధాలకు గురయ్యే అవకాశం లేకపోలేదు. సంబంధిత అధికారులు స్పందించి వాహనాలు రోడ్ పై గాకుండా రోడ్‌కు దూరంగా నిలిపేలా చర్యలు తీసుకొని ప్రమాధాలు జరగకుండా వాహనాదారులకు, దుకాణ యజమానాలకు ఆదేశాలు జారీ చేయాలని ముదిగుంట ప్రజలు కోరుతున్నారు.

## పరుగు పందెంలో విద్యార్థినికి కాంస్య పతకం

**తాండూర్, నవంబర్ 11, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సహస్ర అనే విద్యార్థిని పరుగు పందెంలో కాంస్య పతకం సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ సురభి శరత్ కుమార్ తెలిపారు. ఈనెల 8న ఆసిఫాబాద్ పట్టణంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ స్థాయి 300 మీటర్ల పరుగు పందెంలో సహస్ర ప్రతిభ కనబరిచి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని డైరెక్టర్, ఉపాధ్యాయులు సన్మానించి అభినందించారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం లక్షెట్టిపేట మండలం మోదెల, ఇటిక్యాల, గంపలపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 150, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 97, డిసిఎం. ఎస్. ఆధ్వర్యంలో 63, మెప్మా ఆధ్వర్యంలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యం కోసం త్రాగునీరు, నీడ వసతి కల్పించడంతో పాటు గోనె సంచులు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్ కవర్లు ఇతర సౌకర్యాలు సమకూర్చడంతో పాటు ధాన్యం విక్రయించిన రైతులకు త్వరగా చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ధాన్యం అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్టుల వద్ద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందజేత

**నస్పూర్, నవంబర్ 11, ప్రభాతవార్త**

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ప్రమాద భీమా పథకంలో ప్రీమియం చెల్లించిన లబ్ధిదారుడి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, పోస్టల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్‌లతో కలిసి ప్రమాద బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాదారుడు అందె విజయ్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్‌లో 520 రూపాయలు ప్రమాద బీమా పాలసీ తీసుకున్నారని, ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారని తెలిపారు. తపాలా కార్యాలయం, టాటా గ్రూప్ ఆక్సిడెంటల్ గార్డ్ క్లెయిమ్ సెటిల్ కాగా బాధిత కుటుంబానికి ప్రమాద భీమా చెక్కు అందజేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఈ పథకంలో 20 వేల మంది పాలసీ తీసుకున్నారని, ప్రజలు పోస్టల్ లో ప్రమాద భీమా, పి.ఎం.జె.జె.బి.వై., సుకన్య ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్ పివిఎస్ఎన్ కుమారి, ఐటిఐ ప్రిన్సిపాల్ వై. రమేష్. పోస్టల్ మేనేజర్ సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కులోన్మాద హత్యకు గురైన తలండి శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలి

**పెంచికల్ పేట్, నవంబర్ 11, ప్రభాతవార్త**

అక్టోంబర్ 18న కులోన్మాద హత్యకు గురైన కొమరం భీమ్ జిల్లా దహేగాం మండలం గెర్రే గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళ నిండు గర్భిణీ తలండి శ్రావణి కుటుంబానికి పాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి సత్వర న్యాయం చేయాలని ట్యాగ్స్ జిల్లా కార్యదరి నేర్పల్లి అశోక్ డిమాండ్ చేస్తు మంగళవారం పెంచికల్ పేట్ తహసీల్దార్ కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నెలలు నిండిన గర్భవతిని అతి దారుణంగా హత్య చేసిన వ్యక్తిని సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. తలండి శ్రావణి కుటుంబానికి 5ఎకరాల భూమి, 25లక్షల నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కలిపించి కుటుంబాన్ని ఆదుకోవాలని, భవిష్యత్ లో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి చైతన్యం కలిపించాలని మెమోరాండంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్యాగ్స్ జిల్లా ఉపాధ్యక్షుడు బక్కన, ట్యాగ్స్ నాయకులు శంకర్, దత్తు, అంజన్న, అనిల్, కరుణాకర్, సుధాకర్, పోశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మధిరె అశోక్

**ఆసిఫాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త**

నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మధిరె అశోక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయంలో ఔత్సాయిక పారిశ్రామికవేత్తలకు ఆర్ఎంపి పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వీధి వ్యాపారుల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయబడుతున్న ప్రధానమంత్రి స్వనిధి పథకంపై అవగాహన కల్పించారు. ఆర్ఎంపి పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం యువతకు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవకాశాలను కల్పిస్తుందని, పథకం నిబంధనల ప్రకారం పరిశ్రమలను స్థాపించి అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రధానమంత్రి స్వయం ఉపాధి పథకం, విశ్వకర్మ, పిఎంఎఫ్ఎంఈ, టి ప్రైడ్, టి ఐడియా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, మెప్మా అధికారి మోతిరామ్, ఈడిసి మేనేజర్ నిఖిల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హన్సాజ్ గంగారామ్ ఆహిర్ జన్మదిన వేడుకలు

**ఆసిఫాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

మాజి కేంద్రమంత్రి, జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్ చైర్మెన్ హన్స్ రాజ్ గంగారామ్ ఆహిర్ జన్మదిన వేడుకలను మంగళవారం బీజేపి నాయకులు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. అనంతరం తెలంగాణ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఖాండ్రై విశాల్ మాట్లాడుతూ బీసిలకు న్యాయం చేసేందుకు మాజీ మంత్రి కృషి చేస్తున్నారని, ఆయన కేంద్ర సహాయమంత్రిగా పని చేస్తున్న సమయంలో రాష్ట్ర ఇంచార్జిగా తెలంగాణాలో 4 ఎంపి సీట్లు విజయాన్ని సొంతం చేసుకొన్నట్లు పేర్కొన్నారు. భవిశ్యత్తులో మరిన్ని ఉన్నత శిఖిరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాధిక, గణేష్, సతీష్, కార్తీక్, కుమార్, సాయి, నవీన్, రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయం







**ఆసిఫాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

విద్యారంగ అభివృద్ధికి మోలానా అబుల్ కలాం ఆజాద్ ఎనలేని కృషి చేశారని జిల్లా అదనపు కలెక్టర్, ఇన్చార్జ్ జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. మంగళవారం అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి, మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్, మైనారిటీ ప్రతినిధులతో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో విద్యాశాఖ మంత్రిగా మోలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు చిరస్మరణీయమని, విద్యారంగంలో అమలు చేసిన సంస్కరణలతో భారతరత్న పొందారని తెలిపారు. మోలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని, భారత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలనే లక్ష యంతో విద్యాలయాలు ఏర్పాటు చేశారని, బాలిక విద్యను ప్రోత్సహించి విద్యారంగంలో రాణించాలని ఆకాంక్షి ంచారని తెలిపారు. చదువు ప్రాముఖ్యతను తెలుపుతూ ఎన్నో నవలలు, వ్యాసాలు రాశారని, ఆజాద్ స్ఫూర్తితో జిల్లాలో మైనారిటీల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని, అ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు మోలిక వసతులు, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. మైనారిటీ సంఘాల ప్రతినిధులు విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్, జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, ఆసిఫాబాద్ తహసిల్దార్ రియాజ్ అలీ, మైనారిటీ సంఘాల ప్రతినిధులు ఫయాజ్, రహమాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కెరమెరి నవంబర్ 11 ప్రభాతవార్త :**

భారత సమరయోధుడు,తొలి దేశ విద్యా శాఖ మంత్రి, భారతరత్న మోలానా అబుల్ కలామ్ ఆజాద్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత చదువులు రాణించాలని జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమత విశ్వనాథరావు అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి జైనూరు మండలంలోని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లోఘనంగా జాతీయ విద్య దినోత్సవం నిర్వహించారు. మండల కేంద్రంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల కోసం క్లారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి అన్ని వసతులుతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి విద్యావంతులుగా ఎదగాలన్నారు. ఐఏఎస్ ఐపీఎస్లు డాక్టర్లు ఇంజనీర్లుగా ఎదిగి సమాజంలో మంచి సేవలు అందించాలని అన్నారు. జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆయా పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి మజారోద్దీన్, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలి బ్, మైనారిటీ నాయకులు ఫాజిల్ బియబాని, సన్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్, ఏం ఏ ఆజాద్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ అసద్ అలీ, మాజీ సర్పంచులు భూపతి, జాలిం శావ్, నాయకులు షేక్ అబ్బు, షేక్ రహీం, మోలానా దస్తగిరి, షేక్ ఇక్బాల్, మార్సుకోల సుదర్శన్, ప్రిన్సిపాల్ సోఫియా నాజ్, వైస్ ప్రిన్సిపాల్ అస్మా, ఉపాధ్యాయులు సుమయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులున్నారు.

## భారత తొలి విద్యాశాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్

**నస్పూర్, నవంబర్ 11, ప్రభాతవార్త**

భారత తొలి విద్యాశాఖ మంత్రిగా వినూత్న సంస్కరణలతో విద్యా రంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎనలేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరిలతో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని, భారత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఆజాద్ హయాంలో విశ్వవిద్యాలయాలు ఏర్పాటు అయ్యాయని, బాలిక విద్యను ప్రోత్సహించారని తెలిపారు. చదువు ప్రాముఖ్యతను తెలుపుతూ తన రచనల ద్వారా ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆచరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కెరమెరి, నవంబర్ 11, ప్రభాతవార్త :**

స్వతంత్ర సమరయోధుడు భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం కెరమెరి మండల కేంద్రంలో మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పలువురు మాట్లాడుతూ మోలానా అబ్దుల్ కలాం భారత స్వాతంత్రం కోసం పరితపించిన వ్యక్తిగా విద్య వికాసాల కొరకు కృషిచేసి దేశభక్తికి మతాలు అడ్డు రావని నిరూపించిన వ్యక్తిగా చరిత్రలో నిలిచారన్నారు తొలి కేంద్ర విద్యా శాఖ మంత్రి మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ 1947 నుంచి 1958 వరకు పనిచేసే ఎన్నో విద్యాసంస్థలను స్థాపించారు నేడు జాతీయ విద్యా దినోత్సవంగా స్మరించుకోవడం మన అదృష్టంగా భావించాలన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ ఇఫ్తార్ అహ్మద్, మాజీ ఉపసర్పంచ్ నిస్సార్ దేశముక్, షేక్ కుద్బుద్దిన్ గాయక్వాడ్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరోకరికి గాయాలు

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బంధువుల ఆందోళన

**బజార్‌హత్నూర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బోథ్ సిఐ గురు స్వామి మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం సాయంత్రం బజార్‌హత్నూర్ గ్రామానికి చెందిన చెవుల రత్నమాల(48) తన కుమారుడు చెవుల లక్ష్మణ్(22)తో కలిసి వ్యవసాయ పనులు ముగించుకొని ఎద్దుల బండిపై గ్రామానికి వెళ్తుండగా, అదే సమయంలో నిందితుడు తరడపు ప్రదీప్ కుమార్, తన వాహనం కారు నెంబర్ 23బిహెచ్5470జిను మద్యం మత్తులో అత్యంత నిర్లక్ష్యంగా, వేగంగా నడుపుతూ, బజార్‌హత్నూర్ గ్రామ శివారులో ఎద్దుల బండిని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో బాధితురాలు చెవుల రత్నమాల గాయాలతో అక్కడికక్కడే మరణించగా, కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. దర్యాప్తు ద్వారా నిందితుడు మద్యం సేవించి వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపినట్లు నిర్ధారణ కావడంతో, బోథ్ పోలీసు సీఐ గురుస్వామి నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. కాయ కష్టం చేసుకుని బ్రతికే, రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితి ఆ కుటుంబం అని బంధువులు తెలిపారు. అయితే సోమవారం రోజు పోస్టుమార్టం అయిన తర్వాత మృతదేహాన్ని తీసుకువచ్చిన వాహనంతో బంధువులు రోడ్డుపై బైఠాయించి దాదాపు 2 గంటలపాటు రాస్తారోకో చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఈ ప్రమాదానికి కారకుడైన తరడపు ప్రదీప్‌కు కఠిన శిక్ష వేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ఇచ్చోడా సీఐ బండారి రాజు వచ్చి ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులతో మాట్లాడి బాదిత కుటుంబానికి న్యాయం చేస్తామని, ప్రమాదానికి కారకుడైన వ్యక్తికి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో శాంతించి అంత్యక్రియలు నిర్వహించారు. కాలు విరిగి మంచానికి పరిమితమైన లక్ష్మణ్ కన్నతల్లి కళ్ళముందే చనిపోవడం, కనీసం కడసారి చూపు కూడా నోచుకోలేని ఆయనను చూసి బంధువులు, కుటుంబ సభ్యులు బోరున విలపించిన ఘటన గ్రామస్తుల మనుసులను కలచి వేసింది.




వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

# అందెశ్రీ మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు



అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పింస్తున్న సుగుణక్క




**ఉట్నూర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

అందెశ్రీ మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. అందెశ్రీ మృతిపై మంగళవారం ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో పలువురు కళాకారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి అందెశ్రీ హఠాన్మరణం ఎప్పటికీ పూడ్చలేని లోటని పేర్కొన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాడి ప్రజల గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించిన మహనీయుడు అందెశ్రీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జాదవ్ సునీల్, కాంగ్రెస్ నాయకులు పంద్రం శేక్కు, పద్మ శ్రీ కనక రాజు, గుస్సాడి అసోసియేషన్ అధ్యక్షులు కనక సుదర్శన్, కళాకారులు సోయం రమేష్, ఆత్రం దేవుషా, పంద్ర శేకు, సీడాం భీము, జూగ్నాక సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక తిలక్ స్టేడియం నుండి కాంటా చౌరస్తా ఏరియా వరకు తెలంగాణ జానపద కళాకారుల సంఘం మరియు ప్రజా సంఘాలు, మేధావులు,రచయితలు తదితరుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత డాక్టర్ అందె శ్రీ కి క్రొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించి కళాకారుల ఆటపాటలతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధుకర్, బెల్లంపల్లి పట్టణ అధ్యకుడు జంజీరాల దినేష్ కుమార్, బెల్లంపల్లి కళాకారులు సీనియర్ కళాకారులు బొంకూరి రామచందర్, మిట్టపల్లి మల్లేష్, తోటపల్లి రాజేష్, జంగిలి బాలకృష్ణ, ఎండి జానీ బాయ్, మినుముల రాయమల్లు, తెలంగాణ ఉద్యమకారులు రమాదేవి రచయిత, తెలంగాణ ఉద్యమకారులు బంక రమేష్, పోలు శ్రీనివాస్, ఏల్పూరి శంకర్ డోలి సుకుమార్, గొడిసెల శ్రీహరి పూలే పెరియార్ ఆలోచనా వేదిక అధ్యక్షుడు, దుబాపసి రవి ఉపాధ్యక్షుడు, మిట్టపల్లి ప్రవీణ్, భరత్ రుషి, మిట్టపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఉట్నూర్ నవంబర్ 11, ప్రభాతవార్త:**

ఉట్నూరు మండలంలోని దంతన్‌పల్లి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్ వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని తెలిపారు. రైతులు ఈ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్

**ఉట్నూర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**



ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ పట్టణ కేంద్రంలో "పొద్దు పొడుపు బొజ్జన్న అడుగు" మార్నింగ్ వాక్ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఉట్నూర్‌లోని సుభాష్‌నగర్, సేవదాస్‌నగర్, పోచమ్మగల్లి, ఫకీర్ గుట్ట , మెయిన్‌రోడ్‌లోని ప్రజలతో ముచ్చటిస్తూ, వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు, డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం దిశగా ప్రణాళిక చేశారు, అవసరం ఉన్న చోట ట్రాన్స్ఫార్మర్లు, నూతన వాటర్ ట్యాంక్స్, అంగడిబజార్, ఐబీ ప్రాంతాల్లో సులభ్ కాంప్లెక్స్‌ల నిర్వహణకు స్థలం పరిశీలించారు. ఐబీ, వేణునగర్‌లో నూతన సీసీ రోడ్లు, వాకింగ్‌లో బాగంగా మండల కేంద్రంలోనీ కేజీబీవి పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. వాల్లమెస్, వసతి, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కష్ట పడి చదువుకొని ఉన్నతస్తాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ నైపుణ్యాలతో ఆరోగ్య రంగ అభివృద్ధికి కృషి చేయాలి

### ఐటిడిఎ ఇంచార్జ్ పిఓ యువరాజ్ మర్మాట్

**ఉట్నూర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను ఆరోగ్య రంగా అభివృద్ధికి వినియోగించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ, కేర్ విద్యా అకాడమీ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అసిస్టెంట్ నర్స్ కోర్స్ సెంటర్ యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ శిక్షణలో అందిస్తున్న అంశాలను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, శిక్షణకు నిబద్ధతతో హాజరై నేర్చుకున్న అంశాలను వినియోగించి ఆరోగ్య రంగ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం వైద్యరంగంలో విశిష్టమైన మార్పులు తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం యువతకు శిక్షణ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్, బి నాగభూషణ్, శిక్షణ కేంద్రం సిబ్బంది, కేర్ విద్యా అకాడమీ ఆర్గనైజేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





## జాబ్ మేళాకు భారీ స్పందన

**ఉట్నూర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

ఉట్నూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంపార్టికస్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన బ్యాంకు ఇంటర్వ్యూలకు 277 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్ తెలిపారు. ఈ ప్రక్రియలో మొత్తం మూడు రౌండ్లు జరిగాయి. మొదటి రౌండ్ లో 80 మంది, రెండవ రౌండ్ లో 35 మంది షార్ట్ లిస్ట్ అయ్యారు. 15 మంది చివరి రౌండ్‌లో ఎంపికైనట్లు కంపెనీ బీళి వినయ్ తెలిపారు. ఎంపికైన వారికి 20,000 కు పైగా జీతం ఉంటుంది. ఈ కార్యక్రమంలో కంపెనీ బీళి వినయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి ప్రసాద్, కోఆర్డినేటర్ యస్ కె ముజీబ్, డాక్టర్ నర్సింగ్ రావు, డాక్టర్ రాణి, డాక్టర్ అనిత, డాక్టర్ రవీందర్, రాజశేఖర్, శ్రీకాంత్, కరుణాకర్, మెంటార్ చైతన్య, అధ్యాపకులు తిరుపతి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కిషన్, డాక్టర్ నవీన్, రాజుకుమార్, సుధాకర్, నవీన్, నసీర్, స్ఫూర్తి, దేవన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ విగ్రహ ఊరేగింపు

**సారంగాపూర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**



మండలంలోని అడెల్లి గ్రామం నుండి మండల కేంద్రంలోని ఆలయం వరకు రేణుక ఎల్లమ్మ విగ్రహాన్ని గౌడ కులస్తులు ఊరేగింపుగా తీసుకువచ్చారు. గౌడ కులస్తుల కులదైవమైన రేణుక ఎల్లమ్మ నూతన ఆలయాన్ని మండల కేంద్రంలో నిర్మించారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా అడెల్లి గ్రామంలో గల నూతన విగ్రహాన్ని వాయిద్యాలు, నృత్యాలతో, బోనాలతో ఎంతో భక్తి శ్రద్దల మధ్య అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువచ్చారు. నూతన ఆలయ సమీపంలో ఉంచారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, అడెల్లి, సారంగాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## అడెల్లి అమ్మవారి పూజలు

**సారంగాపూర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

మండలంలోని పోచమ్మ దేవాలయంలో మంగళవారం అడేల్లి పోచమ్మ దేవాలయంలో సారంగాపూర్ తాజా మాజీ జెడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, నిర్మల్ ప్రముఖ వ్యాపారి ఆమెడ కిషన్ దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటి సభ్యులు సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడెల్లి టెంపుల్ చైర్మన్ సింగం భోజ గౌడ్, ప్రముఖ నాయకులు అయిర నారాయణ రెడ్డి, ఉట్ల రాజేశ్వర్, దశరథ రాజేశ్వర్, రాజేశ్వర్ రావు, సారంగాపూర్ రేషన్ డీలర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన నాయకులు

**సారంగాపూర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయాన్ని పండితులు గురుమంచి చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని అడెల్లి నుండి నూతన దేవాలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చినారు. అమ్మవారి కార్యక్రమాలు జరుగుతున్న విధానం గురించి తెలుసుకున్నారు. నూతన ఆలయాన్ని మాజీ జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, పిఎస్సిఎస్ చైర్మన్ ఐరన్ నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రాజేశ్వర్, మాజీ అడెల్లి పోచమ్మ చైర్మన్ రాజేశ్వర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

## మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్




**కాగజ్‌నగర్ రూరల్,నవంబర్ 11, ప్రభాతవార్త :**

జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అన్నారు. టీ-సాట్, తెలంగాణ గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ సంయుక్తంగా జిల్లా స్థాయి వ్యాసరచన క్విజ్ వకృత్వ పోటీలను కాగజ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల(ఓల్డ్) లో మంగళవారం నిర్వహించారు. జిల్లా గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ లతీఫ్, కాగజ్‌నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్, జిల్లా ఎఫ్ఏఓ దేవాజి,జిల్లా డిసిఇబి సెక్రటరీ హనుమంతు అధ్యక్షతన జిల్లాలోని ప్రతి మండలం నుంచి విజేతలుగా నిలిచిన 45 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ లో టి-సాట్ వారు ప్రత్యక్ష ప్రసారంగా నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ (టి) మండల విద్యాధికారి వేణుగోపాలరావు, కౌటాల మండల విద్యాధికారి హనుమంతు, చింతలమానేపల్లి మండల విద్యాధికారి జయరాజు,కాగజ్నగర్ పట్టణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, వెంకటరాజయ్య, రామచంద్ర రెడ్డి, వివిధ మండలాల గైడ్ టీచర్లు పాల్గొనడం పాల్గొన్నారఉ. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమొంటో,బహుమతులు ప్రధానం చేయడం చేశారు. మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించడం జరిగింది.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**తాండూర్, నవంబర్ 11, ప్రభాతవార్త :**



15న నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్ ను అందరు సద్వినియోగం చేసుకోవాలని తాండూర్ సిఐ దేవయ్య కోరారు. తాండూర్ సర్కిల్ పరిధిలోని మాదారం, భీమిని, కన్నెపల్లి, తాండూర్ పోలీస్ పరిధిలోని ప్రజలు క్షణికావేశంలో నమోదు చేసుకున్న చిన్న చిన్న కేసులు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, చెక్ బౌన్స్, చిన్నపాటి సివిల్ తగాదాలు వంటి రాజీ పడుటకు అవకాశం ఉన్న కేసులను న్యాయస్థానం పరిధిలో స్వచ్ఛందంగా రాజీ కుదుర్చుకోవడం ద్వారా త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని సిఐ సూచించారు.

# ఘనంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త :**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవేడుకలను కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోసిని చింతగూడ బ్రాంచ్‌లో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్, సిబ్బంది కేక్‌కట్ చేసి బ్యాంకు వచ్చిన ఖాతాదారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ సుమిద్ నిమసత్కర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న సేవల గురించి ఖాతాదారులకు వివరించారు. కోసిని చింతగూడ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సుమిద్ నిమసత్కర్, ఫీల్డ్ ఆఫీసర్ సూరజ్, అసిస్టెంట్ మేనేజర్ ప్రఫుల్,క్యాషియర్ ప్రమోద్,ఐకేపి మెప్మా ఆర్‌పిలు,బ్యాంకు మిత్రలు జగ్గారావు, శ్యామ్‌సుందర్,రాజు,బ్యాంకు సిబ్బంది దేవమ్మ, అశోక్,ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.




వేడుకల్లో పాల్గొన్న బ్యాంకు అధికారులు,సిబ్బంది



మాట్లాడుతున్న బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునార్ రమేష్

# ధర్మ పోరాట దీక్షను విజయవంతం చేయాలి

## బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునార్ రమేష్

**ఆసిఫాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త :**

బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు అష్టాంగ ఆందోళనలు జిల్లా వ్యాప్తంగా బిసిల ధర్మ పోరాట దీక్షలు చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 13న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉదయం 9 గంటల నుండి దీక్ష ప్రారంభం అవుతుందని, బీసీ జేఏసీ నాయకులు, కుల సంఘుల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, రైతు విభాగం అధ్యక్షులు వైరాగాడే మారుతీ, బీసీ నాయకులు కోట వెంకన్న, సిరికొండ సాయి కృష్ణ, శెండే నాందేవ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# చలో జోడేఘాట్ కరపత్రాల ఆవిష్కరణ

**బెజ్జూర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

బెజ్జూర్ మండలంలోని సలగుపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏటిప సద్మేక వెంకటేశ్వర్ ఈనెల 16వ తేదీన జోడేఘాట్లో జరిగే ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోర్తెటి రమేష్, ఉపాధ్యాయులతో కలిసి మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. రాష్ట్రంలో ఆదివాసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఎంతో కృషి చేస్తోందని కావున ఆదివాసి ఉపాధ్యాయులు అందరూ దీన్ని ఇంకా బలోపేతం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 3 కు ప్రత్యామ్నాయంగా మరొక జీవో తీసుకువచ్చి ప్రత్యేక ఏజెన్సీ డిఎస్సీ నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉపాధ్యాయులు తిరుపతి, రాజారాం, హన్మంతు, భుజంగరావు, విజయ్ కుమార్, భువనేశ్వరి, సురేష్, రవీంద్రనాథ్, రాములు పాల్గొన్నారు.



# సర్వేయర్లకు బేసిక్ జీతం ఇవ్వాలి

## కలెక్టర్‌కు వినతిపత్రం

**సారంగాపూర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

సర్వేయర్లకు బేసిక్ జీతం ఇవ్వాలని మండలంలోని లైసెన్స్ సర్వేయర్స్ 2025 బ్యాచ్ సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సర్వేయర్లకు ఫైల్ ఆధారంగా పనులు అప్పగించడం జరుగుతోందని, ప్రతి ఫైల్ పూర్తిచేయడానికి సగటున మూడు నుండి నాలుగు సార్లు సైట్‌కి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఈ కారణంగా బైక్ పెట్రోల్, ఆహారం, పరికరాల నిర్వహణ వంటి ఖర్చులు గణనీయంగా పెరుగుతున్నాయని వివరించారు. ఈ పరిస్థితుల్లో సర్వేయర్లకు బేసిక్ జీతం ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. వేతన విధానం అమలు చేస్తే సర్వేయర్లకు స్థిరమైన ఆదాయం లభించి, వారు తమ పనిని మరింత సమర్థవంతంగా నిర్వహించగలరని పేర్కొన్నారు. జిల్లా పరిపాలన తమ వినతిని సానుకూలంగా పరిగణించి తగిన చర్యలు తీసుకుంటుందనే నమ్మకాన్ని సర్వేయర్లు వ్యక్తం చేశారు.



# ఆదివాసీ ధర్మయుద్ధ సభ విజయవంతం చేయాలి

**నార్నూర్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

ఆదివాసుల హక్కుల సాధన కోసం ఈ నెల 23న ఉట్నూర్‌లో నిర్వహించనున్న ఆదివాసీ ధర్మయుద్ధ సభను విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాదిరావ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ధర్మయుద్ధ సభ పోస్టర్లను విడుదల చేశారు. ఆదివాసీల రిజర్వేషన్లను కొల్లగొడుతున్న లంబాడలను తక్షణం ఎస్టీ జాబితా నుండీ తొలగించాలని డిమాండ్ చేశారు. తమ హక్కుల సాధన కోసం ఉట్నూర్‌లో జరగనున్న సభకు ఆదివాసులు వేలాదిగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మెస్రం మాణిక్‌రావ్, మోతీరాం, హన్మతరావ్, జంగు, కృష్ణ, లక్ష్మణ్, జూగాదిరావ్, భీంరావ్, సుంగు, ఆదివాసీ నాయకులు ప్రజలు ఉన్నారు.

# పూసుగూడ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో సత్యనారాయణ

**సిర్పూర్ (టి),నవంబర్ 11 ప్రభాతవార్త :**

మండలంలోని పూసుగూడ పాఠశాలను మంగళవారం రోజున ఎంపీడీవో సత్యనారాయణ సుందర్శించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలకి సమయపాలన పాటించాలని అని అన్నారు. పూసు గుడాలోని ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులనుపూర్తి చేసి వెంటనే బిల్లులు పొందాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో సత్యనారాయణ